





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం | 28 మే 2025

పేజీలు 8




కెసి కెనాల్‌లో పేరుకోపోతున్న గుర్రపుడెక్క దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కృషి చేసేందుకు ప్రయత్నిస్తుంటే కార్పొరేషన్ అధికారులు మాత్రం మంత్రి చెప్పిన మాటలను భేఖాతరు చేసి మధ్యలోనే వదిలేసిన వైనంపై సూర్య ప్రత్యేక కథనం. నగరంలోని కెసి కెనాల్, సుద్దవంక వాగు, హంద్రీ జంగిల్ క్లియర్ పనులపై మంత్రి ప్రత్యేక శ్రద్ద వహించి ప్రజలకు ఎలాంటి అసౌక ర్యాలు కలుగకుండ, వ్యాధుల బారిన పడకుండ ఉండేందుకు యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య, జంగిల్ క్లియర్, కెసి కెనాల్, సుద్దవంక వాగు పను లు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఇందుకు కావాల్సిన నిధులను కూడా మంత్రి కేటాయించడం జరిగింది. అయితే కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది తూతమంత్రంగా పనులను చేసి క్లియర్ చేసినట్లు చెబుతున్నారు. అయితే నగరంలోని సంతోష్ నగర్ నుంచి జొహరాపురం వరకు ఆరున్నర కి.మీల పరిధిలో కెసి కెనాల్‌ను శుభ్రం చేసేందుకు కార్పొరేషన్,జలవనరుల శాఖ కి.మీకు రూ.9.50లక్షలు నిధులు మంజూరైతే అధికారులు 2కి.మీలు మాత్రమే చేసి మొత్తం చేసినట్లుగా వదిలేశారు. బంగారు పేట నుంచి జొహరాపురం వరకు కెసి కెనాల్ డంప్ యార్డుగా మారిపోయినా దాని ని క్లియర్ చేయకుండ వదిలేశారు. దానికి తోడు కెసి కెనాల్ చుట్టుపక్కల ఉన్న హోటల్, ఇంటి యజమానులు చెత్తను కూడా అక్కడే వేయడంతో దుర్గంధం గా మారి అటువైపు వెళ్లే ప్రజలు ముక్కమూసుకో వాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిగతా 2లో



సుద్ద వంక వాగులో జేసిబితో పూడిక పనులు నిర్వహిస్తున్న దృశ్యం( ఫైల్‌ఫోటో)

# డంప్‌యార్డుగా మారిన కెసి కెనాల్

- ఆగిన సుద్దవంక వాగు, హంద్రీ జంగిల్ క్లియర్ పనులు
- అధికారులు మధ్యలోనే ఆపేసిన వైనం
- మంత్రి మాట బేఖాతరు



కెసి కెనాల్‌లో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారం



పారిశుద్ధ్యం లోపించి డంప్‌యార్డుగా మారిన కెసి కెనాల్ దృశ్యం



మధ్యలోనే ఆగిపోయిన జంగిల్ క్లియర్(ఫైల్‌ఫోటో)

# చైనాతో పోటీ పడండి

- మోదీ భజన చేస్తున్న చంద్రబాబు ,పవన్
- ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక భారీగా పెరిగిన అప్పులు
- జూన్ 2న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** భారతదేశం ఆర్థికంగా జపాన్‌ను దాటిపోయిందని మోదీ భజన చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ప్రపంచంలో రెండవ స్థానంలో ఉన్న చైనాతో పోటీ పడాలని మోదీకి చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం కర్నూలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 12 కోట్ల జనాభా ఉన్న జపాన్‌ను దాటేసామని చంకలు గుద్దుకుంటున్నారని ఆయన విమర్శించారు. మిగతా 2లో

## శిశు గృహ పిల్లలను

# ప్రేమతో చూసుకోవాలి



చిన్నారితో షేక్‌హ్యాండ్ తీసుకుంటున్న కలెక్టర్

- పిల్లల విషయంలో ఎలాంటి తప్పులు జరగరాదు
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
- శిశు గృహ చిన్నారులకు డైరీమిల్క్ చాక్లెట్లు అందించిన కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** శిశు గృహ కేంద్రంలో ఉన్న పిల్లలను తమ సొంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని, కుటుంబ వాతావరణంలో పెంచాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. మిగతా 2లో

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం

- విజన్ ఉన్న నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు
- పాదయాత్రతో ప్రజల కష్టాలు తెలుసుకున్న లోకేష్
- కడప మహానాడులో పేర్కొన్న మంత్రి టి.జి భరత్



మంత్రి టి.జి భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రానున్న నాలుగేళ్ల న వ ం య ం ల లో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్ స్పష్టం చేశారు. విజన్ ఉన్న చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబ డులు వస్తు న్నాయని, అలాగే భారీ పరిశ్రమ లు ఏర్పాటు కాబోతున్నాయని మంత్రి చెప్పారు. సుదీర్ఘమైన పాద యాత్రతో ప్రజల కష్టాలు తెలుసు కున్న నారా లోకేష్ సమస్యల పరిష్కారానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి భరత్ కొనియాడా రు. కడపలో జరుగుతున్న తెదేపా మహా నాడు కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. టీజీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటే ఒక పెద్ద బ్రాండ్ అన్నారు. దేశ విదేశాల్లో ఆయన గురించి ఎంతో మంది గొప్పగా చెప్పుకుం టారని చెప్పారు. అలాంటి వ్యక్తి సీఎంగా ఉండటం ఏపీ ప్రజలకు గొప్ప వరం అన్నారు.మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసేటప్పుడు వారం తర్వాత మిగతా 2లో

సూర్య

బుధవారం | 28 మే 2025

# డంప్ యార్డుగా మారిన కెసి కెనాల్

(మొదటి పేజీ తరువాయి)

త్వరలో కెసి కెనాల్‌కు నీరు వస్తే ఆ దిబ్బలు అలాగే ఉండిపోతాయని తెలిసినా కూడా అటువైపు కార్పొరేషన్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. అలాగే సుద్దవంక వాగు కూడా శ్రీరామ్ నగర్ బ్రిడ్జి వద్ద నుండి కెసి కెనాల్ బ్రిడ్జి వరకు పూడిక తీసి క్లియర్ చేయాల్సి ఉంగా దానిని కూడా మధ్యలోనే వదిలేశారు. దీంతో చిన్నపాటి వర్షం పడినా గణేష్ నగర్ వైపు వెళ్లే కెసి కెనాల్ బ్రిడ్జిపైకి మురికినీరు ఎక్కి పారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అర్ధరాత్రి వాగు వచ్చిందంటే అటువైపు వెళ్లే ప్రజలు వెనక్కి వచ్చి శ్రీరామ్ నగర్ బ్రిడ్జి మీద నుండి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే హంద్రీ నదిలో జంగిల్ క్లియర్ పేరుతో చేపట్టిన పనులు కూడా అధికారులు మధ్యలోనే ఆపేశారు. ఆనంద్ టాకీస్ వద్ద నుంచి బుధవార పేట మీదుగా జొహరాపురం వరకు క్లియర్ చేయాల్సిన జంగిల్ క్లియర్ పనులు బుధవారం పేట బ్రిడ్జి వరకు కూడా పూర్తి కాలేదు. అయితే మంత్రి అనుకున్న లక్ష్యాన్ని అధికారులు నీరుగారుస్తున్నారు. మొదటి రోజు హడావుడిగా పనులు చేపట్టిన అధికారులు పనులు పూర్తి చేస్తున్నట్లు ఫోటోలు సోషల్ మీడియాలో పెట్టి పబ్లిసిటీ చేసుకుని ఆ మరుసటి రోజు నుంచి పనులు నిలిపివేశారు. దీంతో ప్రజల్లో మంత్రికి ఉన్న మంచి పేరు కూడా అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరుగారే విధంగా ఉంది. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు మంత్రి టీజీ భరత్ నగర అభివృద్ధి కోసం చేపట్టిన పనులను పూర్తి చేస్తారా..ఇక్కడికే వదిలేస్తారా..అన్నది వేచిచూద్దాం.

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పాదయాత్ర ఆగిపోతుందని అప్పటి అధికార పార్టీ చెప్పినా పట్టుదలతో దాదాపు 3 వేల కి.మీ. పైగా ఆయన పాదయాత్ర చేశారన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ఎంతో నేర్చుకున్నారని,వారి కష్టాలుతెలుసుకొని వాటి పరిష్కారానికి ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల పారిశ్రామిక వేత్తలు ఎంత బాధపడ్డారో అందరికీ తెలుసన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక స్వాతంత్ర్యం వచ్చిందని పారిశ్రామికవేత్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రూ.9.40 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ ఏడాదిలో సాధించామని వివరించారు. రానున్న నాలుగేళ్లలో భారీగా పెట్టుబడులు తీసుకొస్తామని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి అన్నివిధాలా ప్రోత్సహించి త్వరగా అనుమతులు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ఎన్నికల్లో మాటిచ్చిన విధంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

# మహానాడుకు తరలి వెళ్లిన బనగానపల్లె టీడీపీ నేతలు



మహానాడుకు తరలివెళ్లిన టీడీపీ నేతలు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహానాడు సభ 27,28,29వ తేదీలో కొనసాగుతుంది. ఈ మహానాడుకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన బనగానపల్లె నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

# మహానాడును జయప్రదం చేద్దాం

-కొండాపురం టిడిపి నాయకులు చవ్వా శివారెడ్డి, పైడెలా పవన్ రెడ్డి





**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** బుధవారం, గురువారం కడప పట్టణంలో జరిగే 43వ మహానాడును జయప్రదం చేద్దాం రండి అంటూ కొండాపురం టిడిపి నాయకులు చవ్వా శివారెడ్డి, పైడెలా పవన్ రెడ్డి లు పిలుపునిచ్చారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్వర్గీయులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుతెలుగుదేశం పార్టీని 1982స్థాపించారని అప్పటినుండి ఇప్పటివరకు రాష్ట్ర సంక్షేమానికి మరియు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో తొడ్పాడిందని వారు అన్నారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కి సంక్షేమం కోసం ఎంతగానో శ్రమిస్తున్నారని అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగాఉన్నారని బావి తరాల భవిష్యత్ తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని మన మందరం ఈ మహానాడు ద్వారా తెలియజేయాలనీ వారు పిలుపునిచ్చారు అశేష జనవాహిని మధ్య మహానాడు కార్యక్రమం జరగాలని అందుకోసం నియోజకవర్గం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, టిడిపి నాయకులు భార్గవ్ రామ్ నాయుడు, టిడిపి యువనాయకుడు భూమా జగత్ విఖ్యత్ రెడ్డి ఆధ్వర్యంలో దొర్నిపాడు మరియు నియోజకవర్గం లోని మిగతా మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానాడు కార్యక్రమం ను విజయవంతం చేద్దామని వారు అన్నారు ఈ కార్యక్రమం లో కొండాపురం టిడిపి నాయకులు చవ్వా శివారెడ్డి, పైడెలా పవన్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చైనాతో పోటీ పడండి

(మొదటి పేజీ తరువాయి)

జపాన్ దేశ జిడిపి 4.186గా ఉండగా, 146 కోట్ల జనాభా ఉన్న భారతదేశ జిడిపి 4.187గా ందని, జనాభా ప్రకారం 134 కోట్ల జనాభా అధికంగా ఉన్న భారతదేశ జిడిపి ఎంత ఉండాలని ఆయన ప్రశ్నించారు. ప్రపంచంలో అమెరికా తర్వాత చైనా 19.3 శాతం ఆర్థిక వృద్ధితో రెండవ స్థానంలో ఉందని, చైనాతో పోటీ పడకుండా జపాన్‌తో పోటీ పడడమేమిటని ఆయన నిలదీశారు. మోదీ భజన చేస్తున్న చంద్రబాబు ఏ విషయంలో భారత్ అభివృద్ధి చెందిందో చెప్పాలని డిమాండ్ చేశారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చిన సమయంలో భారత్ అప్పు 84 లక్షల కోట్ల రూపాయలు కాగా ఇప్పుడు 224లక్షల కోట్ల రూపాయలకు చేరుకుందని, ఇదేనా అభివృద్ధి అని ఆయన ప్రశ్నించారు. మోదీ అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల్లో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గాయా? ఉద్యోగాలిచ్చారా? విదేశాల్లో ఉన్న నల్లడబ్బును వెనక్కు తెచ్చారా? మాటిచ్చిన ప్రకారం ప్రజలకు పంచారా? చెప్పాలని ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్‌తో యుద్ధాన్ని ఎందుకు అర్థంతరంగా ఆపేశారో చంద్రబాబు, పవన్‌లు చెప్పగలరా? అని ఆయన అడిగారు. ట్రంప్ చెబితే యుద్ధం విరమించి భారత్ పరువు తీసేసారని, అదే ఇందిరా గాంధీ, మన్మోహన్ సింగ్ హయాంలో అమెరికా మధ్యవర్తిత్వాన్ని ఎంత మాత్రం అంగీకరించలేదని ఆయన గుర్తు చేశారు. మోదీ భజన చేస్తున్న చంద్రబాబు తన వైఖరి మార్చుకోవాలని, లేకపోతే ప్రజలు క్షమించరని ఆయన అన్నారు. జమిలి ఎన్నికలపై తమిళనాడులోని డిఎంకె ప్రభుత్వంతో మాట్లాడతానని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పడం హాస్యాస్పదం అని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇంత వరకు నెరవేర్చలేకపోయారని ఆయన విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చినహామీ మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు కేంద్రప్రభుత్వం ఇస్తున్న నిధులతో కలిపి పెట్టుబడికి 20వేల రూపాయలు ఇవ్వాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జూన్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించబోతోందని ఆయన చెప్పారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాధం, జి.చంద్ర శేఖర్, నగర సహాయ కార్యదర్శులు సి.మహేష్, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శిశు గృహ పిల్లలను ప్రేమతో చూసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం స్థానిక సి క్యాంపులో ఉన్న శిశు గృహ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ శిశు గృహంలో ఉన్న సదుపాయాలు, పరిసరాలను పరిశీలించి శిశు గృహమంత కలియ తిరిగారు. లివింగ్ రూమ్, ఫీడింగ్ రూమ్, వంట గది, టాయిలెట్‌లు, కంప్యూటర్ గది, ఆఫీస్ రూమ్‌లు అన్ని పరిశీలించారు. శిశు గృహంలో ఉన్న పిల్లలతో మాట్లాడి వారికి డైరీ మిల్క్ చాక్లెట్లు అందించారు. ప్రస్తుతం ఎంతమంది చిన్నారులు ఉన్నారు ప్రతిరోజు పిల్లలను డాక్టర్ పరీక్షిస్తున్నారా..వారికి పాలు, ఇతర సంరక్షణ ఎలా చేస్తున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంతమందిని దత్తత ఇచ్చారు, పిల్లలను చూసుకోవడానికి రాత్రి సమయంలో ఎవరుంటారు అని కలెక్టర్ శిశు కేంద్ర ఇంచార్జ్ మేనేజర్ మెహతాజ్ బేగంని అడిగి తెలుసుకున్నారు. ఇందుకు ఇంచార్జ్ మేనేజర్ స్పందిస్తూ శిశు గృహ కేంద్రం 2006లో ప్రారంభమైందని, 2006నుండి ఇప్పటివరకు 132మందిని దత్తత ఇవ్వడం జరిగిందని, అందులో ఇతర దేశాలకు 17మందిని దత్తత ఇవ్వడం



చిన్నారులకు చాక్లెట్లు అందచేస్తున్న కలెక్టర్

జరిగిందన్నారు. ఇప్పుడు ప్రస్తుతం ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారని తెలిపారు. ఒక అమ్మాయి మాట్లాడడానికి ఇబ్బంది పడుతుందని అధికారులు తెలుపగా స్పీచ్ థెరపీ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. డాక్టర్ వారానికి ఒకసారి వస్తారని, పిల్లల ఆరోగ్యం బాగోలేకుంటే క్రమం తప్పకుండ వస్తారని తెలిపారు. కలెక్టర్ శిశు గృహ కేంద్రాన్ని పరిశీలించి సేవలు భేష్‌గా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల విషయంలో ఎలాంటి తప్పు జరగకుండ చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే ప్రస్తుతం ఉన్న పిల్లలను దత్తత ఇవ్వడానికి ఆన్‌లైన్ పోర్టల్‌లో వారి డేటాను ఎంట్రీ చేశారా అని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దత్తత ఇచ్చిన తర్వా త పిల్లలు ఏ విధంగా ఉన్నారని ఫాలో అప్ చేస్తున్నారా..?అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. శిశు గృహ కేంద్రంలో ఫ్లోరింగ్ బాగోలేదని, డ్రైనేజీ సమస్య, భవనానికి పెయింటింగ్, భవన మరమత్తులు చేయించాలని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అందుకు సంబంధించిన ఎస్టిమేట్లు ఆర్అండ్‌బి ఎస్ఈతో ఎస్టిమేట్ వేయించి పంపాలని ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. ఇంతకి మించిన మెరుగైన భవనం ఏ, బి, సి క్యాంప్ క్వార్టర్‌లలో ఉంటే చూడాలని వాటిని కేటాయించే విధంగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా బాలల సంరక్షణ అధికారి శారద, శిశు గృహ కేంద్రం ఇంచార్జ్ మేనేజర్ మెహతాజ్ బేగం తదితరులున్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యం చర్యలు చేపట్టండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం, సోక్ పిట్స్, తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎక్కడపడితే చెత్తాచెదారం పేరుకునిపోయిందని పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా మనసు పెట్టి పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలు ఉన్నాయని వాటి పరిసర ప్రాంతాల్లో చెత్తా చెదారం ఉండకుండా పరిశుభ్రత చర్యలు తప్పని సరిగా ఉండేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముమ్మర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సోక్‌పిట్స్‌కు సంబంధించి పెండింగ్ ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలని చాగలమర్రి, మిడుతూరు మండలాల్లో ఎక్కువగా అనుమతులు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌కు సంబంధించి కొత్తగా బిసి వసతి గృహాలకు 27, సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు 28, ఇతర పర్యాటక ప్రాంతాల్లో 8 మంజూరు చేయడం జరిగిందని వాటిని నాణ్యతతో నిర్మించాలన్నారు. వ్యక్తిగత సోక్‌పిట్స్‌కు సంబంధించి 5,777 కేటాయించడం జరిగిందని అందులో 2,223 నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని పెండింగ్ ఉన్న వాటిని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రకు జిల్లాలో ఇప్పటి వరకు ప్రతినెల నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు సేకరించి ప్రతి సచివాలయం, మండల కార్యాలయాల్లో గోడకు థీమ్‌ల ప్రకారం ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జూన్ 16వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు అందరూ యోగాంధ్రలో పాల్గొనాలన్నారు. అనంతరం పిఆర్ వన్ యాప్‌ను ఓపెన్ చేసి అందులో ఈఓఆర్‌డీలు నమోదు చేయాల్సిన అంశాలపై కలెక్టర్ పరిశీలించారు.



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

# పెద్దకడుబూరులో 38.4 మి.మీ వర్షపాతం నమోదు



**పెద్దకడుబూరు ,మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో సోమవారం ఉదయం 8గంటల నుంచి రాత్రి 7.35 గంటల వరకు ఏకధాటిగా భారీ వర్షం కురిసింది. దీంతో మండలంలో 38.4 మి.మీ వర్షపాతం నమోదైందని మండల ఎ.ఎస్.ఓ వెంకటేశ్వర్లు మంగళవారం విలేకరుల కు తెలిపారు.భారీ వర్షాలు వల్ల పంట పొలాలు పదును కావడంతో రైతులు ముందస్తుగా పత్తి విత్తనాలు నాటుకోవడానికి రైతులు వ్యవసాయ కూలీలు వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యారు. ఇప్పటికే పెద్దకడుబూరు కల్లుకుంట. ముచ్చిగేరి. కంభళదిన్నే. గవిగట్టు. చిన్నతుంభళం. బసలదోడ్డి. నాగలాపురం. ఓంనగర్. బాపులదొడ్డి. రంగాపురం. తారాపురం హెచ్ మురువణీ. కంభళదహాల్. హనుమాపురం దోడ్డిమేకల. మేకడోనా తదితర గ్రామాలలో రైతులు విత్తనాలు విత్తుకొవడంలో ఉదయం నుంచి నిమగ్నమైపోయారు. అలాగే ఎకరానికి విత్తనాలు నాటుకోడానికి రూ.1200లు కూలీలకు ఖర్చు అవుతుందని రైతులు తెలిపారు. తొలకరి వర్షాలు కురువడం వల్ల రైతులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.దీని వల్ల లాభం కలుగుతుం దా..మళ్లీ సమయానికి వర్షాలు పడకుండా వెనుకకు చాటేస్తాయా అని సందిగ్ధంలో మునిగినట్లు పలువురు రైతులు తెల్పుతున్నారు.

## విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజలకు భద్రతా, భరోసా

**- గ్రామాల్లో ప్రజల మధ్య ఐక్యత కొరకు అవగాహన కార్యక్రమాలు**

**- జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఎన్ఫోర్స్మెంట్‌లో భాగంగా జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ మరింత బలోపేతం చేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగకుండా, నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. మంగళవారం జిల్లాలోని పోలీసులు ఆయా పోలీసు స్టేషన్‌ల పరిధిలో వాహనాల తనిఖీలు చేపట్టారు. అనుమానితుల గుర్తించి వారి వివరాలు, వేలిముద్రలను మొబైల్ చెక్ డివైజ్ ద్వారా పరిశీలించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలతో సమావేశాలు నిర్వహించారు. అల్లర్లకు పాల్పడకుండా ఐక్యమత్యంగా జీవించాలని సూచించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ క్రైమ్ నేరాలు, తదితర వాటిపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హైవేపై ఫేస్ వాష్, తదితర కార్యక్రమాలను చేపట్టారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడుపరాదని అన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను తరలించరాదని తెలిపారు. రహదారి భద్రతా నియమాల ఉల్లంఘనపై జరిమానాలు విధించారు.

## దూదేకుల కమిటీలను విస్తరించాలి



మాట్లాడుతున్న దూదేకుల సంఘం నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రతి మండలంలో దూదేకుల సంఘం కమిటిలను విస్తరించాలని రాష్ట్ర గౌరవాధ్యక్షులు డా.బాబన్ తెలిపారు. ఈ సందర్భంగా దూదేకుల సంఘం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక వాసవి పాఠశాలలో నూర్ బాషా దూదేకుల జిల్లా సమావేశంను జిల్లా అధ్యక్షులు దస్తగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా.బాబన్ మాట్లాడుతూ జిల్లాలో దూదేకుల సంఘం బలోపేతం కోసం కమిటిలు ఏర్పడి పటిష్టం చేయాలని అన్నారు. అలాగే దూదేకుల సంఘంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, తదితర వాటిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం ఆర్ఎంపి వైద్యులు దస్తగిరి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి చెందాలంటే ఎలాంటి విమర్శలకు లోనుకాకుండా, విమర్శించిన వారిని పట్టించుకోకుండా సంఘం పని చేయాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. పట్టణ కమిటి అధ్యక్షులు షేక్షా వలి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన 15 మంది విద్యార్థులకు పారితోషికం అందిస్తానని తెలిపారు. అలాగే టైలర్ దస్తగిరి, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు వసుమతిలు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ హుస్సేనప్ప, పట్టణ కమిటి సెక్రటరీ ఆదాము, ట్రెజరర్ సోమశేఖర్, యూత్ కమిటి అధ్యక్షులు గబ్బర్ దస్తగిరి, రెహమాన్, బేతంచెర్ల, ఆళ్లగడ్డ, ఉయ్యాలవాడ, చాగలమర్రి, ఆత్మకూరు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తనివ్వం



మాట్లాడుతున్న ఈఈ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రైతులకు విద్యుత్ కనెక్షన్‌ల విషయంలో కార్యాలయాల చుట్టూ తిరగవద్దని నంద్యాల ఈఈ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాలలోని విద్యుత్ కార్యాలయంలో మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు నంద్యాల డివిజన్‌లో రైతుల కనెక్షన్‌ల కోసం 2021 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. వీటిలో గత ఏడాది డిసెంబరు 23 వరకు డబ్బులు చెల్లించిన 779 మంది రైతులకు డిసిఆర్, ట్రాన్సఫరల్‌తో పాటు అలాట్మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చే నెల ఆఖరుకు మొత్తం 1631 రైతులకు విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వడం పూర్తి అవుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు కలుగనివ్వమని తెలిపారు. దీనికి సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. నంద్యాల రూరల్‌లో ఉన్న 16 మండలాల్లో కాంట్రాక్టర్లు పనులు చేస్తున్నారని అన్నారు. అందువల్ల రైతులు కార్యాలయాల చుట్టూ తిరగవద్దని వారికి సీనియారిటీ ప్రకారం డబ్బులు చెల్లించిన వారికి విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే జిల్లాలోని ప్రతి కుటుంబం పిఎం సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకుని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని సూచించారు.

# తైక్వాండో ఛాంపియన్ కర్నూలు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆద్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీల్లో కర్నూలు జిల్లా క్రీడాకారులు అత్యధికంగా బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించి చాంపియన్ షిప్‌ను కర్నూలు క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. ఈ బహుమతుల ప్రధాన కార్యక్రమానికి కర్నూలు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సిఈఓ విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా తైక్వాండో సంఘం ఇంచార్జ్ కార్యదర్శి సతీష్ కుమార్, నంద్యాల ఇంచార్జ్ అబ్దుల్ మాజీద్, పోటీల పర్యవేక్షకులు సాయిబాబా, నయాబ్ రసూల్ తదితరులు పాల్గొని విజేతలకు పతకాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమం తప్పకుండ సాధన చేస్తే మంచి ఫలితాలను సాధిస్తారన్నారు. పతకాలు దక్కని క్రీడాకారులు నిరాశకు గురికాకుండ రానున్న క్రీడా పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధిస్తారని ఆకాంక్షించారు. రెండో స్థానంలో నిలిచిన నంద్యాల క్రీడాకారులకు, మూడు స్థానంలో నిలిచిన ఎమ్మిగనూరు క్రీడాకారులకు ట్రోఫీలు అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు వీరేష్ బాబు, శివన్న, పరమేష్, ధర్మేంధ్ర తదితరులున్నారు.

## యోగా శిక్షకులకు శిక్షణ



శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ఎంపిక చేసిన శిక్షకులకు శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు మంగళవారం ప్రారంభించినట్లు తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. శిక్షణా కార్యక్రమాన్ని యోగా శిక్షకులు నిర్మల, శివప్రసాద్‌రెడ్డిలు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ శిక్షణ పొందిన శిక్షకులు మండల స్థాయిలో 200 మందికి యోగా శిక్షణ ఇస్తారని అన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గ్రామ స్థాయిలో అందరికీ అందుబాటులో యోగా అనే అంశంపై పోటీలు నిర్వహిస్తామని అన్నారు. వీటిలో గెలుపొందిన విజేతలు జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు మండల స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఇక్కడ గెలుపొందిన వారు జిల్లా స్థాయిలో జూన్ 9 నుంచి 14వ తేదీ వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య పరికరాల కొనుగోలుకు ఆమోదం



కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో మంగళవారం పర్చేస్ కమిటీలో పలు ముఖ్యమైన వైద్య పరికరాలు కొనుగోలుకు సంబంధించి కార్యచరణ రూపొందించారు. అందులో భాగంగా ముఖ్యంగా కొనుగోలు చేసే వైద్య పరికరాలు 1. హారిజంటల్ ఆటో క్లియర్, 2. ఎయిర్ కంప్రెసర్, 3. ఏఎంసిలో ఆక్సిజన్ పానెల్, 4. రెండు హీమోడయాలసిస్ మిషన్లు కొనుగోలు చేయడానికి కమిటీ ఆమోదించినట్లు తెలియజేశారు. హెచ్‌ఓడిలు, కమిటీ సభ్యులు డాక్టర్ పి హరిచరణ్, డా.కె శ్రీనివాసులు, డా.పి శ్రీనివాసులు, డా.జి విశాల, డా.ఎ శ్రీలక్ష్మి, డా.ఎస్ లక్ష్మీబాయి, డా.బి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఇవి ఎంతగానో తోడ్పడతాయని అన్నారు.

## నగర సుందరీకరణను పాడు చేస్తే కఠిన చర్యలు - కమీషనర్ రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలో కూడళ్లపై, డివైడర్లపై, ప్రభుత్వ ఆస్తుల పై పోస్టర్లు, బ్యానర్లు అతికించి నగర సుందరీకరణను పాడు చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్ర బాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధాన కూడళ్లు, డివైడర్ల మధ్యలోని స్తంబాలు, గోడలపై బ్యానర్లు, పోస్టర్లు అతికించడం వల్ల లక్షలాది ప్రజాధనంతో చేపట్టిన సుందరీకరణను పాడు చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిని ఎవరైనా అతిక్రమించి నగర సుందరీకరణకు ఆటంకం కలిగిస్తే అట్టివారిపై మున్సిపల్ కౌన్సిల్ సిఆర్. నెం. 78ప్రకారం జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమీషనర్ హెచ్చరించారు. అలాగే అనుమతి లేకుండ ప్రైవేటు ఆస్తులపై పోస్టర్లు, బ్యానర్లు అతికించినా చర్యలు తీసుకుంటామని కమీషనర్ స్పష్టం చేశారు.

## సౌభాగ్య పౌడర్ తాగి ఆశ కార్యకర్త మృతి



మృతి చెందిన ఆశ కార్యకర్త బేబీ ఫైల్ ఫోటో

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:** బండి ఆత్మకూరు మండలంలోని సంత జూటూరు గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త గోవిందిన్నె బేబీ(42) నీళ్లలో సౌభాగ్య పౌడర్ కలుపుకొని తాగి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుం ది. బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల మేరకు గత ఏడు సంవత్సరాల నుండి షుగర్ వ్యాధితో బాధ పడుతుందని,జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో నీళ్లలో సౌభాగ్య పౌడర్ కలుపుకొని తాగి మృతి చెందినట్లు తెలిపారు.మృతి చెందిన బేబీ సంతజూటూరు ఆరోగ్య ఉపకేంద్రంలో ఆశ వర్కర్ గా విధులు నిర్వహిస్తుంది.మృతురాలి కుమారుడు విజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# నంద్యాల కమీషనర్‌కు తీవ్ర అస్వస్థత

– ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స

– పరామర్శించిన ప్రముఖులు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల కమీషనర్ నిరంజన్‌రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నంద్యాలలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కమీషనర్‌ను నంద్యాలకు చెందిన పలువురు ప్రముఖులు పరామర్శించారు. వివరాల్లోకి వెళ్తే.. నంద్యాల కమీషనర్ నిరంజన్‌రెడ్డి మంగళవారం ఉదయం పారిశుధ్య విధులకు హాజరయ్యారు. ఆ సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో మొదట ఒక వైద్యుడి వద్ద ప్రథమ చికిత్స తీసుకున్నారు. అనంతరం ఆయన ఇండస్ గుండె ఆసుపత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు ఆయనకు స్టంట్ వేశారు. విషయం తెలిసిన వెంటనే టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ఆసుపత్రికి వెళ్ళి ఆయనను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని కమీషనర్‌కు ధైర్యం చెప్పారు.



కమీషనర్‌ను పరామర్శిస్తున్న ఎన్ఎండీ ఫిరోజ్

కమీషనర్‌ను మున్సిపల్ కౌన్సిలర్ ఖండె శ్యామ్ సుందర్‌లాల్, కోఆప్షన్ సభ్యుడు సుబ్రహ్మణ్యం, సలాముల్లా, పలువురు కౌన్సిలర్లు, టీడీపీ, వైసీపీ నాయకులు, మున్సిపల్ ఉద్యోగులు పరామర్శించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## ఘనంగా నెహ్రూ, వీరేశలింగం పంతులు వర్ధంతి



నెహ్రూ, వీరేశలింగం పంతులుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, సంఘ కర్త కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి వేడుకలు మంగళవారం జిల్లా కేంద్ర గ్రంధాలయంలోడిప్యూటీ లైబ్రేరియన్ పెద్దక్క ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ కార్యదర్శి ప్రకాష్ పాల్గొని నెహ్రూ, వీరశలింగం పంతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ, వీరేశలింగం పంతులు దేశానికి చేసిన సేవలను వివరిస్తూ మనందరం వారు చూపిన బాటలో నడుస్తూ దేశాన్ని కాపాడుకుంటూ మనందరం అభివృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ మాస్టర్ సుధీర్ రాజు, యాగంటి ఈశ్వరప్ప, గ్రంధాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికలు ఉన్నత విద్యను అభ్యసించాలి

– సీడీపీఓ నరసమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ

**మంత్రాలయం రూరల, మజం న్యూస :** బాలకలు నైపుణ్యత కలిగిన ఉన్నత విద్యను అభ్యసించాలని మంత్రాలయం సీడీపీఓ నరసమ్మ పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిధిలోని రాఘవేంద్ర నగర్‌లో నాల్గవ అంగన్వాడి సెంటర్‌లో కిషోర్ వికాస్ వేసవి సెలవుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సీడీపీఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం మే 2వ తేది నుండి జూన్ 10వరకు అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నామన్నారు. సైబర్ నేరాలు ఆన్‌లైన్ భద్రత వివిధ సమస్యలపై వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వీర గోవిందమ్మ, పిహెచ్‌సి జ్యోతి మహిళా పోలీస్ శాంతి అంగన్‌వాడి టీచర్ శ్వేత, ఆశా వర్కర్ సుజాత, లలిత, ఆయాలు కిషోర్ బాలికలు, వివికే మహిళా సంఘం లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరం



మాట్లాడుతున్న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఆర్.వెంకటరమణ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఆర్.వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం డా.వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లా అడ్వయిజరి కమిటి పిసిపిఎన్‌డిటి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా.వెంకటరమణ మాట్లాడుతూ లింగ నిర్ధారణ చేయడం నేరమని అన్నారు. అలాగే జిల్లాలో ఉన్నటువంటి స్కానింగ్ సెంటర్లు తప్పకుండా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వద్ద ప్రభుత్వం నిర్దేశించిన రుసుముతో నమోదు చేసిన తరువాత స్కానింగ్‌లు నిర్వహించాలని తెలిపారు. అనంతరం పలు అంశాలపై కమిటి సభ్యులు నిర్ధారణలు చేశారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డా.సలీమున్నిసా, వైద్యులు శ్రీనివాస్ రెడ్డి, డిపిఆర్ఓ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పోరాటంలో రమాబాయి కృషి మరువలేనిది



మాట్లాడుతున్న పట్నం రాజేశ్వరి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితంలో కానీ ఆయన చేసిన పోరాటంలో కానీ రమాబాయి అంబేద్కర్ కృషి మరువలేనిదని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, మహిళ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక మహిళ ఐక్యవేదిక ప్రధాన కార్యాలయంలో రమాబాయి అంబేద్కర్ 90వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, పట్నం రాజేశ్వరిలు మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ తన త్యాగాల పునాదుల మీద బాబాసాహెబ్ అంబేద్కర్‌ని ఒక మేరు పర్వతంగా నిలబెట్టిందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్కో మెట్టు వెనుక రమాబాయి పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయాలు ఎన్నో ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కి ఎల్లవేళల తోడుంటూ ఎన్నో కష్టాలను అనుభవిస్తూ జీవితం సాగించడం అంటే రమాబాయి ఆత్మస్థైర్యం మనకు అర్థమవుతుందన్నారు. అంబేద్కర్ మనకు ఎంత చేశారో అంతే అంబేద్కర్‌కి రమాబాయి చేశారన్నది జగమెరిగిన వాస్తవమని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు అర్బన్ పరిధిలో 29, 30వ వార్డుల్లో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ నగర నాయకులు జి ఏసు అధికారులను కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 29వ వార్డులో సూర్య భవనం వెనుక వీధిలో వీధిలైట్లు వెలగడం లేదని, అలాగే 30వ వార్డు షరీన్ నగర్‌లో కూడా వీధి దీపాలు వెలగడం లేదని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ఛామకాలువ సమీపంలో అనుమానాస్పద స్థితిలో మృతదేహాన్ని గుర్తించారు. సౌజన్య మోటార్స్ పక్కన కాలువలో ఒక వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించి మృతదేహాన్ని బయటకు తీశారు. తాగిన మైకంలో కాలువలో పడి చనిపోయాడా..? మరేదైనా కారణమా అన్నది తెలియాల్సి ఉంది.



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

## యోగాపై శిక్షణ కార్యక్రమం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం టిఓటి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్‌లకు, యోగాసనాలపై యువతకు, స్వయం సహాయక సంఘ సభ్యులకు, రైతులకు శిక్షణ ఇచ్చుటకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ యోగేంద్ర, నోడల్ ఆఫీసర్ చిరంజీవి, రైనర్ జోష్ణ పాల్గొని గ్రామ సచివాలయ స్థాయిలో నిర్వహించవలసిన 14రకాల యోగా ఈవెంట్లను తెలియజేసి వాటిపై ప్రాక్టికల్‌గా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఓటిలు తదితరులు పాల్గొన్నారు.



యోగాసనాలు వేసిన దృశ్యం



మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు

## రిటైర్డు విఆర్ఓకు నివాళి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని చట్నేహళ్ళి గ్రామ రిటైర్డు విఆర్ఓ అనారోగ్యంతో బాధ పడుతూ, సోమవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, టీటీడీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డిలు వీరన్న గౌడ్ కుటుంబాని ఫోన్‌లో పరామర్శించగా వైఎస్సార్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి గ్రామానికి చేరుకొని వీరన్న గౌడ్ బౌతిక కాయంకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితోపాటు వైఎస్సార్సిపి మండల అధ్యక్షులు భీమారెడ్డి, వైఎస్సార్సిపి మండల ఇంచార్జీ సి.వి. విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ ఆంజినయ్య, మాజీ సర్పంచ్ వెంకటేష్, ఆలింగప్ప, ఎంపిటీసీ సభ్యుడు రామాంజనేయులు, నాయకులు ఉన్నారు.

# మురుగు తొలగించండి


నిలిచిన వర్షపు నీటిని తోడుతున్న కాలనీ వాసులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని మల్లెవేముల గ్రామంలోని ఎస్సీ కాలనీ కొద్దిపాటి వర్షానికే జలమయమయ్యింది. గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురికి కాలువలు లేకపోవడంతో మురికి నీరంతా కాలనీలో నిలిచిపోయి ప్రమాదకరంగా మారింది. నీరు నిలువకుండా చేయ్యండని ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోలేదని కాలనీ వాసులు వాపోయారు. ఈ మురికి నీరు నిల్వ ఉండటంతో కాలనీలో విషపురుగులు, ప్రమాదకరమైన దోమల బెడద అధికమయ్యిందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమ కాలనీ సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## వడ్డెమాన్ లో సీఎస్ఐ చర్చి 11వ వార్షికోత్సవ వేడుకలు

**- రెవరెండ్ ఇమ్మానియేల్ బాబుకు సన్మానం - గురువులకు సన్మానం చేసిన సంఘ పెద్దలు**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలోని దక్షిణ ఇండియా సంఘం చర్చి పదకొండవ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గార్గేయపురం సి ఎస్ ఐ ఫాస్ట్రేట్ చైర్మన్ కిరణ్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాపులను ద్వేషించకు.. పాపాలను ద్వేషించు .. అన్న ప్రేమ మూర్తి దైవ కుమారుడు ఏసు క్రీస్తు అంటూ ప్రసంగించారు. అనంతరం క్రైస్తవ సోదరులకు ప్రభోజనం అందజేశారు. సిఎస్ఐ సంఘ కమిటీ మెంబర్లు యాట ప్రభాకర్, సగినేల జైపాల్ వారి సతీమణులు ప్రమీలమ్మ ,నాగమ్మ, సంఘ ఉపదేశి యాకోబు , మహిళలు రవణమ్మ ,సురేఖ తదితరుల ఆధ్వర్యంలో సి ఎస్ ఐ చర్చి గురువు పదోన్నతి పై వెళ్లిన రెవరెండ్ ఇమ్మానియేల్ బాబు దంపతులకు పూలమాలవేసి దుశ్యాలువతో ఘనంగా సన్మానించారు.

## యోగాతో రోగాలు మాయం..హౌసింగ్ పీడీ హరి గోపాల్


మాట్లాడుతున్న హౌసింగ్ పిడి హరి గోపాల్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రతి వ్యక్తి దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని ఆళ్లగడ్డ మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ పీడీ హరి గోపాల్ తెలిపారు. ఆళ్లగడ్డలోని డాక్టర్ రామలింగారెడ్డి కళ్యాణమండపంలో మంగళవారం యోగాంధ్ర క్యాంపెయిన్లో భాగంగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక, శారీరక ఉల్లాసం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగ సాధన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైల్ ను తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



తనిఖీ చేస్తున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని సబ్ జైల్ ను మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ బి.లీలా వేంకట శేషాద్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన ఖైదీలతో మాట్లాడుతు ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలన్నారు. న్యాయవాదిని పెట్టుకోలేని నిరుపేదలకు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం సబ్ జైలు రికార్డులను, ఖైదీలకు ఇచ్చే ఆహారం మెను ప్రకారం ఇస్తున్నారా లేదా అని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరిండెంట్ షెల్వంత్, ప్యానల్ అడ్వకేట్ లార్డ్‌వర్డ్‌వర్స్ మోహన్,మెడికల్ ఆఫీసర్‌డాక్టర్‌నాగ మస్తాన్ పాల్గొన్నారు.

## కడుపు నొప్పి తాళ్ళలేక వివాహిత మహిళ మృతి



**తుగ్గలి, మేజర్ న్యూస్ :** తుగ్గలి మండలం జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన పి. కృష్ణవేణి వయస్సు (47)అనేవివాహిత మహిళ మంగళవారము కడుపునొప్పి తాళలేక వాస్మాయిల్ మందు తాగి మృతి చెప్పినట్లు జొన్నగిరి ఎస్సై మల్లి కార్జున తెలిపారు. ఎస్సీ తెలిపిన వివరాల ప్రకారం పి కృష్ణవేణి భర్త రామచంద్ర అను ఆమెకు గత రెండు సంవత్సరాలనుండి కడుపునొప్పితో బాధపడుతూ కుటుంబ సభ్యులు వివిధ హాస్పిటల్స్ లో చూపించిన తగ్గకపోవడంతో సోమవారం ఉదయం 6 గంటల సమయంలో చనిపోవాలని క్షణికావేశంలో వస్మాయిల్ త్రాగడం జరిగింది. గమనించిన కుటుంబ సభ్యులు గుత్తి ప్రభుత్వ హాస్పిటల్ కి మరియు అక్కడి నుండి కర్నూలు కి తరలించగా అప్పటికే కృష్ణవేణి మృతి చెందడం జరిగిందని వైద్యులు తెలిపారు . పత్తికొండ మండలం హొస్సురు గ్రామానికి చెందిన కృష్ణవేణి సొంత తమ్ముడు జయరాముడు పిర్యాదు మేరకు జొన్నగిరి పోలీసులు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి కేసు దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చనిపోయిన కృష్ణవేణికి పిల్లలు లేరు. వివాహం అయ్యి 25 సంవత్సరాలు అయినట్లు వారు తెలిపారు.

# రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన తహశీల్దార్


రేషన్ దుకాణంను తనిఖీ చేసిన తహశీల్దార్ పురుషోత్తమ్ముడు

**సి.బెళగల్,మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం కంబదహాల్ గ్రామంలో మంగళవారం తహశీల్దార్ పురుషోత్తమ్ముడు రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరా శాఖ రేషన్ పంపిణికి తగు చర్యలు తీసుకొంది. గత ప్రభుత్వం రేషన్ వాహనాలను ఏర్పాటుచేసి యండియు అవురేటర్ల ద్వారా రేషన్ పంపిణీ చేసేవారు. అందులో అవకతవకలు జరిగాయాన్ని రేషన్ వాహనాలను నేటి కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. అందులో భాగంగా జూన్ నెల నుండి మునుపటి పద్ధతి డీలర్ దుకాణం నందు పౌరసరఫరా సరుకులను పంపిణికి రంగం సిద్ధం చేసింది. యండియు ఆపరేటర్ల వద్ద నుండి బియ్యం కాట,మిషన్, థంబ్ వంటి పరికరాలను డీలర్ల దుకాణాలకు అప్పగించారా లేదా అనే అంశంపై తహశీల్దార్ పురుషోత్తమ్ముడు కంబదహాల్ గ్రామంలోని రేషన్ దుకాణం నెం.10, మరియొక్క దుకాణం నెం.35లను తనిఖీ చేశారు. జూన్ నెల నుండి రేషన్ పంపిణీ సక్రమంగా నిర్వర్తించాలని, అందుకు ప్రజలకు తెలిసేవిధంగా గ్రామంలో దండోరా వేయించాలని రేషన్ దుకాణ యజమానులు ఏ. రేఖరాణి, యురామకృష్ణలకు తహశీల్దార్ పురుషోత్తమ్ముడు సూచించారు. పౌరసరఫరా ఇంచార్జి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో చేసుకున్న ఒప్పందాలు సక్రమంగా అమలు చేయండి

**పొగాకు రైతులను దగా చేస్తున్న కంపెనీలపై కఠినమైన చర్యలు తీసుకోండి**
**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లాలో పొగాకు వేసినటువంటి రైతులను పొగాకు కొనుగోలు, రేట్ల విషయంలో దగా చేస్తున్న పొగాకు కంపెనీల పైన రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, ఆళ్లగడ్డ ప్రాంత పొగాకు రైతులు పి. సుబ్బనరసయ్య, లక్ష్మీ నరసయ్య, సుబ్రహ్మణ్యం, ఓబులేసు, భాష తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొగాకు రైతుల సమస్యలను తెలుసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు మంగళవారం మర్రిపల్లె, నరసాపురం, తిప్పారెడ్డిపల్లె, మిట్టపల్లె గ్రామాలలో పొగాకు రైతులతో కలిసి మాట్లాడారు. అనంతరం ఆళ్లగడ్డలో పొగాకు రైతులతో కలిసి రామచంద్రుడు మాట్లాడుతూ ఆళ్లగడ్డ, రుద్రవరం, సిరివెళ్ల, మహానంది, పాణ్యం, బనగానపల్లె మండలాలతో పాటు జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లో సుమారు 30 వేల ఎకరాల్లో పొగాకు సాగు అయిందన్నారు. అలయన్స్ వన్, జిపిఐ, ఎం.ఎల్, ఐటిసి కంపెనీ లకు చెందిన చుక్క బర్లి, బ్యార్ని రకాలకు చెందిన పొగాకు ను రైతులు సాగు చేశారని, అయితే కొన్ని కంపెనీలు లోప భూష్టమైనటు వంటి ఒప్పందాలను చేసుకున్నాయని, ఒప్పంద పత్రాలలో పొందుపరిచిన విధంగా క్వింటాల్ కు 18 వేల రూపాయలు అమలు చేయకపోవడం, రైతాంగం పండించిన మొత్తం పొగాకును సకాలంలో కొనుగోలు చేయకపోవడం మూలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈనెల 20వ తేదీ నుండి ఈ ఒప్పందాలను అమలు చేయడం ప్రారంభించిన పొగాకు కంపెనీలు అమలు చేసే విషయంలో సక్రమమైన చర్యలు చేపట్టడం లేదన్నారు. ఇందులో ప్రధానమైనది నాణ్యత పేరుతో రేటు సగానికి సగం తగ్గించడం అన్యాయమని, రైతుల ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన పొగాకు కూడా రేట్లు తగ్గించడం ఏమాత్రం సబబు కాదన్నారు.

**రైతుల వద్ద నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయాలి :** రైతుల వద్ద నుంచి ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుగంగ, కేసీ కెనాల్ పరిధిలో ఖరీఫ్ మరియు రబీ సీజన్లో అత్యధిక విస్తీర్ణం వరి పంట సాగు చేశారని, మళ్లీ ఖరీఫ్ ప్రారంభమవుతున్న వరి ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి ప్రభుత్వాలు చేయడం లేదన్నారు. మద్దతు ధరలు అమలుచేసి వెంటనే రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మహానాడుకు బస్సులలో,వాహనాలలో తరలిన టిడిపి నాయకులు



**తుగ్గలి,మేజర్ న్యూస్ :** కడపలో జరిగే టిడిపి మహానాడుకు తుగ్గలి మండలానికి చెందిన టిడిపినాయకులు, కార్యకర్తలు బస్సులలో, వాహనాలలో మంగళవారము తరలి వెళ్లడం జరిగింది. టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో తుగ్గలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలను,బస్సులలో తరలించారు. మరి కొంతమంది నాయకులు కార్యక ర్తలు వాహనాలలో తదిలి వెళ్లడం జరిగింది. తరలి వెళ్లిన వారిలో రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సలహా కమిటీ సభ్యులు కొత్తపల్లి గుడిసెల వెంకటపతి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కే. నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు, తిమ్మయ్య చౌదరి, బీసీ వెంకటస్వామి, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, కదు ముకుంట్ల పక్కీరప్ప, మిద్దె వెంకటేష్,మిద్దె రవి, సర్పంచ్ ఓబులేసు, సంఘాల కృష్ణ, లక్ష్మణ స్వామి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

# నేటి నుంచి ఇంటర్ అడ్వాన్స్ ప్రాక్టికల్స్ సప్లమెంటరీ పరీక్షలు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ప్రాక్టికల్స్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సునీత తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. ప్రభుత్వ బాలికల ఎస్వైవీసీ గర్నమెంట్ జూనియన్ కళాశాలలో జనరల్ క్యాటగిరి పరీక్షలు, బీబీజే, ఎస్పీజీ ఒకేషనల్ జూనియర్ కళాశాల లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనరల్ ప్రాక్టికల్స్‌కు 23 మంది, ఒకేషనల్ ప్రాక్టికల్స్‌కు 233 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.

## పదోన్నతులలో ఎస్టీ అభ్యర్థులను చేర్చాలి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** విద్యాశాఖ నిర్వహిస్తున్న పదోన్నతుల్లో ఎస్టీ అభ్యర్థులను చేర్చాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బన్న, లక్ష్మణ్ నాయకులు కోరారు. పాఠశాల సహాయకులు, బయాలజీ, ఫిజిక్స్ సైన్స్‌లతో పాటు సోషియల్ స్టడీస్ సబ్జెక్టుల్లో ఎస్టీ అభ్యర్థులను చేర్చాలని డీఈవో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ ఈనెల 26న పై సబ్జెక్టుల జాబితాలో ఎస్టీ క్యాటగిరికి చెందిన అభ్యర్థుల పేర్లను చేర్చలేదని అన్నారు. జీవో నంబర్ 5 ప్రకారం పదోన్నతుల్లో 5 పోస్టులకంటే ఎక్కువ పోస్టులు ఉన్న వాటికి పదోన్నతుల్లో రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులను ఆయా సబ్జెక్టులలో చేర్చి న్యాయం చేయాలని కోరారు.

## నేడు ఎన్‌టీఆర్‌కు ఘన నివాళి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** దివంగత నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని బుధవారం నంద్యాలలో ఘన నివాళి అర్పించనున్నారు. మంత్రి ఫరూక్ శ్రీనివాససెంటర్ లోని ఎన్‌టీఆర్ కాంశ్య విగ్రహానికి నివాళులర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి రావాలని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది. అనంతరం మంత్రి ఫరూక్ రెండవ రోజు మహానాడు కార్యక్రమానికి కడపకు వెళ్తారని తెలిపారు.

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గతవారం తరువాయి)

### పేదరికం - ప్రాక్టీస్ బిట్స్

**52. గ్రామీణ పేదరికాన్ని తగ్గించడంలో, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు (డిఆర్‌డిఎ) ఎలా తోడ్పడుతున్నాయి?**

ఎ. దేశంలో వెనుకబడిన ప్రాంతాలలో డిఆర్‌డిఎలు పంచాయితీ రాజ్ సంస్థలుగా పనిచేస్తున్నాయి.

బి. పేదరికం, పోషకాహార లోపాలకు గల కారణాలపై శాస్త్రీయ అధ్యయనాన్ని చేపట్టి వివరణాత్మకమైన పరిష్కార చర్యలను సిద్ధం చేస్తుంది.

సి. పేదరిక వ్యతిరేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయటానికి డిఆర్‌డిఎలు ఇంటర్ సెక్టోరల్ మరియు ఇంటర్ డిపార్ట్‌మెంటల్ సమన్వయం మరియు సహకారాన్ని పొందుతాయి.

డి. పేదరిక నిరోధక కార్యక్రమాల నిర్వహణ, మరియు వాటికోసం ఉద్దేశించిన నిధులను పర్యవేక్షించి, సమర్థవంతంగా వినియోగించబడటంలో డిఆర్‌డిఎలు బాధ్యత వహిస్తాయి.

పైన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లలో ఏవి సరైనవో గుర్తించుము.

1. సి మరియు డి మాత్రమే
2. డి మాత్రమే సరైనది
3. ఎ,బి,సి,డిలు సరైనవి
4. ఎ,బి,సిలు మాత్రమే సరైనవి.

జవాబు : 1

**53. గ్రామీణాభివృద్ధి అంటే**

ఎ. సర్వేలు నిర్వహించడం, డేటాను రికార్డ్ చేయడం మరియు జనాభా గణాంకాలపై సమాచారాన్ని సేకరించడం.

బి. గ్రామీణ జీవితాలను మెరుగుపరచడం, ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడం, గ్రామీణ ప్రజలను సామాజిక, సాంస్కృతిక మరియు ఆర్థిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించడం.

సి. చట్టాలు మరియు నిబంధనలను ప్రవేశపెట్టడం

డి. ప్రాథమిక స్థాయిలో రాజకీయ సంస్థలకు సంబంధించిన కొత్త విధానాలను ప్రవేశపెట్టడం.

జవాబు : బి

**54. భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కింది వాటిలో ఏది ముఖ్యమైనది?**

ఎ. గ్లోబల్ మార్కెట్ విస్తరణ

బి. కుటీర పరిశ్రమల స్థాపన

సి. సామాజిక మౌలిక సదుపాయాల కల్పన

డి. ఎన్‌జిఓలు

సమాధానం : సి

**55. జే.సి. కుమారప్ప ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రతిపాదించారు. కింది వానిలో దేనిని నొక్కి చెప్పారు?**

ఎ. నీటి పారుదల సౌకర్యాలను విస్తృతపరచడం

బి. శ్వేత విప్లవం

సి. హరిత విప్లవం

డి. గ్రామీణ పారిశ్రామికీకరణ

జవాబు : డి

**56. భారతదేశంలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి శిక్షణ మరియు పరిశోధనలు చేసే సంస్థ ఈ క్రింది వానిలో**

ఎ. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీరాజ్

బి. రూరల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్

సి. నేషనల్ రూరల్ ఇన్‌స్టిట్యూట్

డి. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు

జవాబు : ఎ

**57. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పిఎమ్‌జిఎస్‌వై) కు సంబంధించి సరైన అంశాన్ని గుర్తించుము.**

ఎ. పిఎమ్‌జిఎస్‌వైని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ 2000 సంవత్సరంలో ప్రారంభించారు.

బి. ఈ పథకం ప్రస్తుతం మూడవదశ (పిఎమ్‌జిఎస్‌వై-3)లో ఉంది. దీనిని మాజీ ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ 2018-19 బడ్జెట్ ప్రసంగంలో ప్రారంభించారు.

సి. ఈ పథకం క్రింద ప్రస్తుతం 5,99,090 కి.మీ. మేర రహదారిని నిర్మించడం జరిగింది.

డి. మైదాన ప్రాంతాల్లో 500 కంటే ఎక్కువ జనాభా మరియు కొండ ప్రాంతాల్లో 250 కంటే ఎక్కువ జనాభా ఉన్న నివాసాలకు రోడ్డు కనెక్టివిటీని అందించడం ఈ పథకం లక్ష్యం.

పై అంశాలలో సరైనది గుర్తించుము.

1. ఎ,డి మాత్రమే
2. సి,డి సరైనవి
3. ఎ,సి,డి
4. ఎ,బి,సి,డి సరైనవి.

జవాబు : 4

**58. ఆడపిల్లల తిరస్కరణలను రక్షించడంద్వారా లింగ వివక్షను నిరోధించడం ఏ పథకం లక్ష్యంగా ఉంది?**

ఎ. జనని పథకం

బి. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్

సి. అన్న అమృత హస్తం

డి. బాలికా శిశు రక్షణ పథకం.

జవాబు : డి

**59. జననీ సురక్ష యోజన అనేది ఒక**

ఎ. 100% రాష్ట్ర ప్రాయోజిత పథకం

బి. 100% కేంద్ర ప్రాయోజిత పథకం

సి. కేంద్ర, రాష్ట్రాల వాటా 50:50

డి. 100% ప్రైవేట్‌రంగం స్పాన్సర్ చేయబడుతుంది.

జవాబు : బి

**60. జననీ సురక్ష యోజన (జెయస్‌వై) ని జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (ఎన్‌ఆర్‌హెచ్‌ఎమ్) కింద కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ కింది వాటిలో ఈ పథకం యొక్క లక్ష్యాలు ఏవి?**

ఎ. దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న కుటుంబాల్లోని గర్భిణీ స్త్రీలకు మెరుగైన ఆహారం అందించడం.

బి. ఆరోగ్య కేంద్రంలో డెలివరీ సమయంలో మరియు ప్రసవానంతరం సంస్థాగత సంరక్షణను అందించడం.


సి. ప్రసూతి మరణాల మరియు శిశు మరణాల రేటును తగ్గించడం.

డి. అర్హత కలిగిన గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రయివేటు ఆరోగ్య సదుపాయం పొందిన తల్లి వయసు మరియు పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా నగదు సహాయం పొందటానికి అర్హులు.

పై స్టేట్‌మెంట్‌లను అనుసరించి సరైన సమాధానం ఎంచుకొనుము.

1. ఎ,బి,సి మరియు డి
2. ఎ మరియు డి
3. బి,సి మరియు డి
4. బి మరియు డి

జవాబు : 3




(గత సంచిక తరువాయి)

### ప్రభుత్వ పథకాలు

**పధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎమ్‌ఎఫ్‌బివై) :**

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 18, ఫిబ్రవరి 2016న ప్రారంభించారు.
- రైతుల ఆదాయాన్ని స్థిరీకరించడంలో సహాయపడే పంట వైఫల్యానికి వ్యతిరేకంగా సమగ్ర బీమా రక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.
- ఈ పథకం వన్ నేషన్ - వన్ స్కీమ్ థీమ్‌కు అనుగుణంగా రూపొందించబడింది.
- ఇది జాతీయ వ్యవసాయ బీమా పథకం మరియు సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం అనే రెండు పథకాలను భర్తీ చేస్తుంది.

**లక్ష్యాలు :**

1. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ళు, వ్యాధుల ఫలితంగా నోటిఫై చేయబడిన ఏదైనా పంట విఫలమైనపుడు రైతులకు బీమా కవరేజ్, ఆర్థిక సహాయం అందించబడుతుంది.
2. వ్యవసాయంలో కొనసాగేలా రైతుల ఆదాయాన్ని స్థిరీకరించడం.
3. వినూత్న మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించేలా ప్రోత్సహించడం.
4. వ్యవసాయ రంగానికి రుణప్రవాహాన్ని నిర్ధారించడం.

ప్రీమియం :

- అన్ని ఖరీఫ్ పంటలకు (ఆహారం మరియు నూనెగింజలు) 2% మరియు అన్ని రబీ పంటలకు 1.5% మాత్రమే ఏకరీతి ప్రీమియం రైతులు చెల్లించాలి.
- వార్షిక వాణిజ్య మరియు ఉద్యాన పంటల విషయంలో రైతులు చెల్లించవలసిన ప్రీమియం 5% ఉంటుంది.
- 2016-17లో ప్రారంభమైనప్పటి నుండి 56.96 కోట్ల దరఖాస్తులు రాగా 1,54,469 కోట్ల క్లెయిమ్‌లు చెల్లించబడ్డాయి.

**స్కిల్ ఇండియా మిషన్ (యస్ఐఎమ్) :**

- 2015లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్కిల్ ఇండియా మిషన్‌ను ప్రారంభించారు.
- 2022నాటికి దేశంలో 40 కోట్ల మందికి పైగా వివిధ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.

**ప్రధానమంత్రి కౌసల్ వికాస్ యోజన (పిఎమ్‌కెవివై) :**

- ఈ పథకం 2015లో ప్రారంభించబడినది.
- పెద్ద సంఖ్యలో భారతీయ యువత పరిశ్రమకు సంబంధించిన నైపుణ్య శిక్షణను పొందేలా చేయడం, వారికి మెరుగైన జీవనోపాధిని కల్పించడం ఈ పథకం లక్ష్యాలు.

**మేక్ ఇన్ ఇండియా :**

- సెప్టెంబరు 2014లో మేక్ ఇన్ ఇండియా చొరవను ఆవిష్కరించారు.

**లక్ష్యాలు :**

- భారతదేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ పవర్ హౌస్‌గా రూపొందించడం.
- తయారీ రంగం యొక్క సహకారాన్ని జిడిపికి 25%కి పెంచడం.
- 2022 నాటికి 100 మిలియన్ల ఉద్యోగాలను సృష్టించడం
- దేశంలో వ్యాపారాన్ని సులభతరం చేయడం.
- విదేశీ సంస్థలకు మాత్రమే కాకుండా దేశీయ కంపెనీలు తమ ప్లాంట్లను దేశంలో ఏర్పాటు చేసుకోవటానికి ప్రోత్సాహాన్ని అందించడం.
- అయితే తయారీ రంగం యొక్క జిడిపి వాటా 2022 నాటికి 25%కి చేరుకుంటుందని అంచనా వేయబడింది. అయితే వాస్తవానికి 2013-14లో 16.7% నుండి 2023-24లో 15.9%కి పడిపోయింది.

**స్టార్టప్ ఇండియా :**

- స్టార్టప్ ఇండియా, జనవరి 16, 2016లో ప్రారంభమైనది.
- దేశంలో ఇన్నోవేషన్ మరియు స్టార్టప్‌ల వృద్ధి కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించే లక్ష్యంతో స్టార్టప్ ఇండియా యాక్షన్ ప్లాన్‌ను ప్రధాని ప్రారంభించారు.
- దేశ నిర్మాణానికి, సామాజిక ఆర్థికాభివృద్ధికి మరియు స్వావలంబనకు దోహదపడే స్టార్టప్‌లను గుర్తించి ప్రోత్సహించేందుకు 2022లో జనవరి 16ని జాతీయ స్టార్టప్ డేగా ప్రధాని ప్రకటించారు.
- ఈ పథకం క్రింద ప్రభుత్వం, అంకుర పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి పన్ను, సబ్సిడీ, మూలధన సబ్సిడీలను ప్రకటించింది.
- స్టార్టప్ పరిశ్రమ అభివృద్ధికై ప్రభుత్వం మూడు సంవత్సరాల పాటు ఆదాయ పన్ను మినహాయింపును ప్రకటించింది.

**స్టాండ్ - అప్ ఇండియా పథకం :**

- ఏప్రిల్ 5, 2016లో ప్రారంభమైనది.
- ఈపథకం 2025 సంవత్సరంవరకు పొడిగించబడినది.
- యస్‌సి, యస్‌టి మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యము.

1కోటి రూపాయల వరకు ఋణ సౌకర్యాన్ని అందించబడుతుంది.

- గత 7సంవత్సరాల్లో 1,80,636 ఖాతాలకు సంబంధించి ఈపథకం క్రింద రూ.40,710కోట్లు మంజూరు చేయ బడ్డాయి.
- ఈపథకం క్రింద ఇచ్చిన ఋణాలలో 80% పైగా మహిళలకు అందించ బడ్డాయి.




ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

సూర్య
www.suryaa.com
బుధవారం | 28 మే 2025

ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్

# సమర్ధవంతంగా అమలు చేయాలి

– కలెక్టర్ పి.రంజిత్ బాషా



మాట్లాడుతున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 500లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన కనీసం 50శాతం గిరిజన నివాసితులు కలిగిన జిల్లాల్లోని గ్రామాలలోధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద ఎంపికైన గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, సామాజిక–ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుస్తామన్నారు. జిల్లాలో 7గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రాలయం మండలంలోని పరమాన్ దొడ్డి, హొళగుంద మండలంలోని నెరణికి,కోగిలతోట,హొళగుంద, మద్దికెర మండలంలోని పెరవలి, మద్దికెర(తూర్పు),హంప గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ గ్రామాల్లో పక్కా గృహాలు, రోడ్డు, నీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్లు, ఆయుష్మాన్ కార్డులు, అంగన్‌వాడి సెంటర్ల ఏర్పాటు, ఎల్‌పిజి కనెక్షన్లు, వ్యవసాయ, విద్యుదీకరణ, హాస్టళ్ల ఏర్పాటు తదితర అభివృద్ధి పథకాలను అమలు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జూన్ 15నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలన్నారు. మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని, 17శాఖల ద్వారా ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ పూర్తి స్థాయిలో అమలు కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తులసిదేవి, జడ్‌పి సిఈఓ నాసరరెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, డిఈఓ శామ్యూల్ పాల్, ఆర్‌డబ్ల్యుస్ ఎస్‌ఈ నాగేశ్వరరావు, ఆర్అండ్‌బి ఎస్‌ఈ మహేశ్వరరెడ్డి, డ్వామా పిడి వెంకట రమణయ్య, ఎల్‌డిఎం రామచంద్రరావు, డిఎంహెచ్‌ఓ శాంతికళ, ఐసిడిఎస్ పిడి నిర్మల, డిఎస్ఓ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్డుదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలి



ఆయిల్ ప్యాకెట్‌లను పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రేషన్ కార్డుదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి రంజిత్ బాషా సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక చాణిక్యపురి కాలనీలో ఉన్న సివిల్ సప్లై మండల స్థాయి స్టాక్ పాయింట్‌లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్‌పి షాప్‌లకు సరఫరా చేసే రేషన్ సరుకుల నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడీలకు సరపరా చేసే టేక్ హోమ్ రేషన్‌కి సంబంధించి కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్‌లను, తూకాలు వేసే యంత్రాలను పరిశీలించారు. స్టాక్ పాయింట్‌లో ఏఏ వస్తువులు ఎంత స్టాక్ ఉన్నాయని రిజిస్టర్లను పరిశీలించారు. తనిఖీలు ఎలా జరుగుతున్నాయి, నెలలో ఎన్నిసార్లు తనిఖీలు చేశారని కలెక్టర్ ఆన్‌లైన్ రిపోర్టు ద్వారా పరిశీలించారు. రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. తూకాల్లో తేడాలు ఉండకూడదని ప్రజలకు సక్రమంగా రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం నాగసుధ, డిఎస్ఓ రాజా రఘువీర్, సివిల్ సప్లై కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ పరిమళ తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ విభాగంలో వైద్యుల సేవలు అమూల్యం

– సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు




కేక్ కట్ చేస్తున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కకర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఎమర్జెన్సీ విభాగంలో వైద్యుల సేవలు అమూల్యమైనవని సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు అన్నారు. ఎమర్జెన్సీ మెడిసిన్ డే సందర్భంగా మంగళవారం వైద్యులు, వైద్య సిబ్బందికి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూపరిటెండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ప్రతిరోజు (24గంటలు) వైద్యులు అందిస్తున్న సేవలు ఎనలేనివని, ఎంతోమంది ప్రాణాలు కాపాడడంలో వారి పాత్ర ముఖ్యమని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు తక్షణ వైద్య సహాయం అందించడానికి వైద్యులు, సిబ్బంది సిద్ధంగా ఉంటారని వైద్యులు ఎమర్జెన్సీ విభాగంలో అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనస్తీసియా ప్రొఫెసర్ డా. రామ్ శివనాయక్, డా. సుధీర్, సర్జరీ ప్రొఫెసర్ డా. రామకృష్ణ నాయక్, ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సుబ్రమణ్యం, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ డా. ఫయాజ్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం ప్రారంభం



**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి మండల పరిషత్ కార్యాలయ ఆవరణం లో యోగా ంధ్ర శిక్షణ కార్యక్రమాలను ఎంపీడీఓ జి.మోహన్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా అందరూ ఆరోగ్యవంతగా ఉండడం కోసం యోగా తోనే సాధ్యమని ఆయన చెప్పారు. ముందుగా ఎరుకల చెరువు, తోగర్చెడు, టి. గోకులపాడు, గ్రామాల నుంచి వారికి శిక్షణ నిర్వహించారు. ఈ నెల 28న ఎస్‌హె చ్. ఎర్రగుడి, కృష్ణగిరి, కంబాలపాడు, 29న కోయిలకొండ, కటార్ కొండ, ఆలం కొండ, 30న లక్కసాగరం, పోతుగల్లు, సిహెచ్.ఎర్రగుడి, 31న అమకతాడు, చిట్యాల, గ్రామాలకు కృష్ణగిరి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలోనే శిక్షణ ఉంటుం దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యుటి తహశీల్దార్ లక్షణ్ రాజ్, పలు వురు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా సాధన ద్వారా ఆరోగ్యం

– నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు




ర్యాలీని ప్రారంభించిన కమీషనర్ రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** యోగాసాధన ద్వారా ఆరోగ్యం లభిస్తుందని నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా నగరంలోని ఔట్‌డోర్ స్టేడియం నుండి కొండారెడ్డి బురుజు వరకు నిర్వహించిన మాస్ ర్యాలీని కమీషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాను అందరికి అందించాలనే ఆశయంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో విశాఖపట్నం సముద్ర తీర ప్రాంతంలో 5లక్షల మందితో ఒకే సమయంలో ఒకే వేదికపై సాధన చేసేలా ఒక ఈవెంట్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ శుభసందర్భంలో గ్రామాలు, పట్టణాలు, నగరాలు, కార్పొరేషన్లు అన్ని ప్రాంతాలలో ఉన్న 2కోట్ల మంది రాష్ట్ర ప్రజలను భాగస్వామ్యం చేస్తుందన్నారు. ఈ నెల 21న కర్టన్ రైజర్‌తో ఈవెంట్‌ను ప్రారంభించారన్నారు. నెలరోజులలో ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం ద్వారా ప్రజలకు యోగాపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. యోగాను ప్రతిఒక్కరు నేర్చుకొని అభ్యాసం చేసుకుంటే వారికి ఆరోగ్యం బాగుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ రాజా రఘువీర్, సెట్కూరు సిఈఓ వేణుగోపాల్, డిఎస్‌డిఓ భూపతిరావు, డిఆర్‌డిఏ పిడి రమణారెడ్డి, యోగా సంఘం రాష్ట్ర కార్యదర్శి అవినాష్ శెట్టి, ఫిషరీస్ ఏడి రంగనాథ్ బాబు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేనివి



నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు జిలాని అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను భారత ప్రధానిగా ఎన్నికయ్యారని ఆయన దేశానికి చేసిన సేవలు చిరకాలం నిలిచిపోతాయన్నారు. ప్రజలకు మంచి పరిపాలన దక్షుడని, ఆగర్భ శ్రీమంతుడైన నిరాడంబరుడు అని, స్వాతంత్ర్య ఉద్యమంలో జైలు జీవితాన్ని గడిపారన్నారు. నెహ్రూ మంచి రచయితగా, పండితుడిగా, చరిత్రకారుడిగా, దేశ రాజకీయాల్లో శక్తివంత నాయకుడిగా ఎదిగారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న, ఓబిసి చైర్మన్ డివి సాంబశివుడు, కాంగ్రెస్ నాయకులు ఖాజా హుస్సేన్, శేఖర్, లాజరస్, ఖాద్రి బాషా, సత్యరాజు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యంలోనే కళల పట్ల అభిరుచి ఏర్పడితే విద్య పట్ల ఆసక్తి



జ్యోతి ప్రజ్వళన చేస్తున్న దృశ్యం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** బాల్యంలోనే కళల పట్ల అభిరుచి ఏర్పడితే విద్యార్థులు విద్యారంగం పట్ల ఆసక్తిని పెంచుకుంటారని టీజీవి కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం టీజీవి కళాక్షేత్రంలో సిద్ధేంద్ర కూచిపూడి కళాక్షేత్రం వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన మాట్లాడుతూ కర్నూలులో వేసవి సాంస్కృతిక శిక్షణ శిబిరాల ముగింపు కార్యక్రమం వరుసగా జరుగుతున్నాయన్నారు. నృత్య గురువు జి ఆంజనేయులు ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఆంజనేయులు మాట్లాడుతూ వేసవి శిబిరం విజయవంతంగా ముగిసిందని తెలిపారు. తర్వాత ప్రతిరోజు విద్యార్థులకు సాంస్కృతిక రంగంలో ముఖ్యంగా సంగీత నృత్యంలో శిక్షణ ఇస్తామన్నారు.